# కమ్ సెప్టెంబర్ లేక ఆవో ప్యార్ కరేఁ అను ఒక సుబ్బారావు కథ

—మజుందార్

చిక్కడపల్లిలో పూలన్నీ చూసి రూముకు చేరుకునేసరికి రూములో సుబ్బారావు ఎన్నడూ చూడని ఫోజులో కనపడ్డాడు. వాడిని ఆ రకం ఫోజులో చూడటం అదే తొలి. నాకు తెలిసినంతవరకు వాడెప్పుడూ కళ్ళు మూసుకునో, కనీసం నోరు మూసుకునో కనపడలేదు. అందుకే వాడ్నలా చూసి బోల్డు ఆశ్చర్యపడిపోయి దదిమిలా బాధపడిపోయి "ఏం విశ్వనాథం ఏంటి సంగతి?" అని పలకరించాను.

క్రిందకు వాల్చిన తలలోని రెండు చేతులూ దానికున్న పదివేళ్ళు గుచ్చుకుని, చూస్తున్నాడో లేదో తెలీక అయోమయంలో పడేట్లు క్రాపు ముందుకు తోసుకుని, నా ట్రంక్ పెట్టె మీదకూర్చున్న సుబ్బారావు ఆ ప్రశ్న వినిపించుకోలేదు.

"సుబ్బారావ్! సత్యార్ పిక్చర్ మారింది పోదామా!" అన్నా.

"...............''

"నీ డబ్బులుగూడా నావే - పెళ్దామా' చప్పున నాలిక్కొరుకేసుకున్నాను. కరెక్టు చేసి "నీ ఖర్చుగూడా నాదేలే పోదామా!" అన్నాను.

అప్పటికీ వాడేం మాట్లాడలేదు.

హైదరాబాదులో ప్రైవేట్ బస్సులా ఎప్పుడూ శబ్దం చేస్తుండే సుబ్బారావు ఏం మాట్లాడకపోయేసరికి - చెప్పొద్దు నాకేడుపొచ్చేసింది.

రూమంతా బావురుమంటున్నట్లు, యాజిటేషన్ శాంతియుతంగా జరిగినట్లు, నాగేశ్వరరావు సినిమాకు ఫస్టుడేయే టిక్కెట్లు దొరికినంత యిదనిపించింది.

ఆఖరి ప్రయత్నం చేద్దామని 'తాజ్ వాడు నీకోసం బోర్డింగ్ సెక్షన్ యింకా మూయలేదు'' అన్నాను,

అప్పుడు తలెత్తాడు మెల్లగా, నావైపు ఖాళీ తూటాలు పేల్చినట్లు, కళ్ళఎదుట డబుల్సు వెళ్తుంటే ఏం చేయలేక చూసే పోలీసు చూసినట్లు, పట్టువీడని అప్పారావు కూడ అప్పుడొరక్క డిసపాయింట్ అయినట్లు-అయి చూసినట్లు చూసాడు. సీన్ కానరీలా ఏక్టివ్‌గా వుండేవాడు అలా చూస్తుంటే ప్రాణం చివుక్కుమంది.

"ఏం ఖదా! కథ తిరిగొచ్చిందా ?" అన్నాను.


తల అడ్డంగా ఊపాడు.

"బుధవారం బినాక వినపడటంలేదా?"

అడ్డంగా తలూపాడు.

"ఖర్మకాలి ఏదన్నా తెలుగు పిక్చర్కుగాని వెళ్ళావా?"

కాదన్నట్లు తల తెగ ఊపేసాడు. వాడు ఎంతకూ జవాబు చెప్పక తల ఊఁ ఊపేస్తుంటే ప్రక్కన బాయిలర్ పెట్టినట్లయింది.



"చెప్తావా అసలు సంగతి, చంపమంటావా అచ్చంగా!" అన్నాను కోపంగా.

వాడు నా పెట్టె మీదనుంచి లేచాడు. ముందుకు పడ్డ క్రాపు వెనక్కునెట్టాడు. రెండుచేతులు ప్యాంటు జేబుల్లో పెట్టుకున్నాడు. గదికి కిటికీ వుండటాన కిటికీ వద్ద నిల్చున్నాడు. (బయట వర్షం లేదు- పెద్ద చీకటిగానూ లేదు) రోడ్డువేపుచూస్తూ నావైపు తిరగకుండానే మెల్లిగా అన్నాడు.

"సుశీల నన్ను ప్రేమించింది."

"పోనీలే పాపం!" అన్నాను.

"ఏవిఁటి?" అన్నాడు చివుక్కున వెనక్కు తిరిగి.

నేను సరిగా వినలేదేమోనని "ఏవిఁటి" అన్నాను.

"ఏవిఁటి ఏవిఁటి?"

"నీవు అస్సలు ముందస్తుగా అన్నదేవిఁటి?"

"అయితే సరిగ్గా వినేదు. సుశీల నన్ను ప్రేమించేసింది'' అన్నాడు.

"టనా!" అన్నాను.

"టనా ఏవిఁటి నీ బొంద?"

"అహఁ ప్రేమించిదటనా?" అన్నాడు.

"టమే! యిదిగో ప్రూవ్!" అన్నాడు వెనుక జేబులోని పర్సులోని చివరి అర

లోంచి మొదటి కాగితం తీసిస్తూ... ఏడవ్వగా!" అన్నాడు.

"అమ్మతోడు...."

మరుక్షణం ఉత్తరం మడత ల విప్పాను.

"నా సుగ్రీవ్!....సుబ్బారావారే ఫీ యింటి పేరు 'నా' అని నాకెప్పుడు చెప్ప లేదే!" అన్నాను సంబోధన చూపి.

"రేపు శనివారం పూలు చూట్టాని గుడికి వెళ్ళాలి. నిన్నివాళే చంపటం ఇష్ట లేదు. వెధవజోకులు వేయకు" అన్నాడు సీరియస్‌గా.

"పోనీలే .... నెవర్‌మైండ్ ....అద్సరే గాని....అదిగాదుగాని...."

"చెప్పు....చంపను" అన్నాడు

"అవో ప్యార్‌కరేం అంటే దోచా డాయా! పాలిటిక్స్‌లోంచి ఆరేళ్ళు డిబా చెప్తె తర్వాత ఏం గొడవ చేయాలా అ ఆలోచిస్తున్నట్లు మొఖంపెట్టే" అన్నాన.

వాడు అదోవిధంగా నవ్వాడు. వ నన్ను అమ్మాయి రాకుండా లాండ్‌స్కే గార్డెన్‌కు కాపలాగా వుంచాక, అది రి లయిజ్ అయి నవ్వినట్లు నవ్వాడు.

"పోలీసు కంట్రోల్ రూం ఫో నంబరుగాని మీ వాళ్ళ యడ్రస్ గాని యివ్వు!"

నేను గభుక్కున ఉత్తరాన్ని నయిట్ రేంజ్‌లో వుంచుకున్నాను.

"నా సుగ్రీవ్!


నీ కటువంటి నీలికాగితాలు రావట మొదటిసారో కాదోగాని నాకు వ్రాయట అమ్మతోడు, మొదటిసారే. చూసేవాళ్ళ కళ్ళల్లో అందముంటుందిట. అది నిజమో కాదో గాని మొన్నీమధ్య లైబ్రరీవైపు హడావిడిగా వెళ్తుంటే నిన్ను చూసాను. చూసిన క్షణంలోనే నా టిఫెన్ డబ్బా దాంతోపాటు నా హృదయం క్రిందపడ్డాయి టిఫిన్‌డబ్బా అయితే దొరికింది గాని నా హృదయం నీకు దొరకటాన అది కనప లేదు. అందుకే నిన్ను అడుగుతున్నాను నా హృదయం నాకిచ్చేయ్! కాదంటే నీ దిచ్చినాసరే!

నిజం సుగ్రీవ్! లవెట్ ఫస్టుసయిట్ నాకూ మొన్నటిదాక నమ్మకం వుండేది గాదు.

నీ

సుశీల."

ఉత్తరం చదవంగానే నాకు ఆవేశం వచ్చింది. సంతోషం వచ్చింది. సంతో షంతో ఆవేశం వచ్చింది. ఆవేశంతో సంతోషం వచ్చింది.



"నీవు....నీవు...." అన్నాను.

"నేను.... నేను...." వాడు రెట్టిం చాడు.

"తను .... తను .... చాలాగొప్పది. హెలెన్ ఆఫ్ ట్రాయ్‌లాటిది. వెరీ డేరింగ్ క్రీచరిన్ దిస్ వరల్డ్" అన్నాను ఆవే శంగా.

"ఏవిట్రా! సరిగ్గా చెప్పేడు!"

"సుబ్బారావ్! నిన్ను చూసి సిగ్గుపడు తున్నానురా. నిజంగాసిగ్గుపడుతున్నానురా'

పడ్డాక మళ్ళీ ఓ అనుమానం వచ్చింది. లెటర్ మళ్ళీ చూసాను.

"ఎవరు వ్రాసారీ లెటర్?"

"ఆ అమ్మాయే అయివుంటుంది. నేను మాత్రం కాను."

"గుడ్! ఎవరీ సుశీల ఏమాకథ? తెలిపి కూడా చెప్పకపోయావో.... '

"నన్ను క్షమించేసేయ్ బాబ్జీ! యింత కాలం నీకు చెప్పనందుకు. అసలు నేను మొదటినుంచి అనుమానిస్తూనే వున్నాను. నాకు మనసంతా చురుక్ చురుక్‌మంటుంటే ఏవిటో అనుకున్నాను గాని నన్ను సుశీల నమిలేస్తున్నట్లు చూస్తున్నదని అనుకో లేదు. నిజంగా సారి, వెరిసారి. వెరీవెరీ సారి...."

'మానేయ్! ఎవరీ అమ్మాయి!"

"సుశీలని...."

"కోపంగా చూసాను వాడివైపు.

"మా క్లాస్‌మేట్!"

"నోబ్సు .యివ్వటం .పోనీ వయిస్ వర్సా .."

"లేదు ఒట్టు. సరస్వతీదేవి తోడు."

"బావుంటుందా?"

వాడు నాకు సరిగ్గా అరికాలితో సిగిరెట్టు తొక్కితే ఎంత మంటవుంటుందో అంత మంట పుట్టేట్లు చూసాడు.

"బ్రహ్మదేవుడు తన షోరూంలోకని తయారు చేసుకున్న బొమ్మకు ప్రాణం పోస్తుండగా స్లిప్ అయి క్రిందపడి...."

"ఏ రంగులో వుంటుంది సుశీల?"

"గులాబో, మందారో, పారిజాతమో. ఏ రంగో చెప్పినా నీకర్థం కాదులే నీకు!"

"బాపు బొమ్మలా .... అంజన్ కార్టూన్‌లా...."

"ఇంతకీ ఏమంటావురా బాబ్జీ! రేపు చూపిస్తాలే!"

"ఎప్పుడన్నా మాట్లాడావా తనతో?"

"ఆఁ!"

"ఏమని?"

"తనకు ఓటివ్వమంటే సారీఅన్నాను.'

"తనేమంది? '

"నవ్వేసింది."

నేనూ నవ్వేసాను వీడు మా సెంచరీ మనిషి మాత్రంగాదు.

"లెటర్‌కు రిప్లయ్ యిచ్చావా?"

"నేనా?"

"మరి నేనిస్తేం బావుంటుంది సుబ్బారావ్?"

"ఎవరమూ వద్దు ప్రిన్సిపాల్ గారి కిద్దామనుకుంటున్నాను యీ లెటర్!"

"వాట్?"

"అవున్రా బాబ్జి! చదువుకోడానికి వచ్చి ఆడకూతుర్లు లేఖలని, ఆవ్వలని ..."

"ఒరే! సుబ్బారావ్ మాట్లాడటానికి సిగ్గెలా లేదురా నీకు? నిన్నే ప్రేమించాను నా అందగాడా!" అని వ్రాస్తుంటే మామూలు ఆడపిల్లలా అన్నందుకో ప్రిన్సిపాల్‌కో యిద్దామనే దరిద్రపు ఉద్దేశ్యం"

"రేయ్! ఆ అమ్మాయి నామీద కక్ష కట్టిందిరా-ఓటు యివ్వనన్నానని. అంతా నియుంగా నియుంగాదురా-ఇదేదో కుట్రరా-కుట్ర."

"ఛఫ్! నోర్ముయ్! అంతమీన్ నోరు మూసుకో. మమ్మల్ని ఎవరూ ప్రేమించక ఏడుస్తుంటే చక్కగా ప్రేమించానంటే ఆ అమ్మాయి, అలా ఏడుస్తావేంరా!"

"అదికాదురా బాబ్జి!"

"ఛస్ మాట్లాడకింక. మాట్లాడకంతే" ధయిర్యమెంత మందిలో వుంటుందంటావ్? ఎంతమంది అమ్మాయిలు గాని అబ్బాయిలుగాని ధయిర్యంగా అవతలి వాళ్ళతో నిన్ను ప్రేమిస్తున్నానని చెప్ప గలుగుతున్నారు? ఎవరో మనసు లేని వాళ్ళురా ప్రిన్సిపాల్‌కో ఫోర్సాదర్స్‌కో చెప్పుకునేది. ఎంతమంది చావలేక కుర్రవాళ్ళుగాని కుర్రదాన్లు గాని యిష్టపడ్డది పొందలేక పొందింది మాత్రమే వచ్చినట్లు యిష్టపడుతున్నారో నాకు తెలుసు. ఒరే ఇది అన్యాయంరా! నిన్ను ప్రేమించేపిల్లను. చేసుకుంటే నీవేరా సుఖపడేది ఆ అమ్మా! సుశీల....సుశీల కాదురా! సుబ్బానారజయా.

హెలెనాఫ్ట్రాయ్! వీరయ్యాన్ని .... ఒరే సుబ్బారావ్! నీదేరా అదృష్టమంటే! నాకు ఛచ్చే యీర్ష్య పుడుతున్నది. పో వెంటనే వెళ్ళు....పో డ్యూయెట్సు పాడుకో-ఇక్కడుండి సోలోలు ఏడవకు."

వాడు నా ఆవేశం భరించలేనట్లు గభుక్కున బయటకు పరుగెత్తాడు.

* * *

రాత్రికొచ్చాడు రూంకు పుల్లారెడ్డి స్వీటు ప్యాకెట్‌తో. ఇప్పుడు వీడిని చూస్తే యిప్పటిదాకా వీడు తెగ మదనపడి పోయాడని ఎవరితోనయినా చెబితే నన్ను వైట్ హార్స్‌తప్పఎక్కడనిఅనుకోవడం ఖాయం.

"అయితే గురూ! నియుంగా ప్రేమిం



చిందంటావా?" అన్నాడు స్వీటు ప్యాకెటు విప్పుతూ.

"ఇంకా అంటావా-అంటావేమిటి రేపే వెళ్ళి మీ నాన్న యిద్రపిచ్చేయక.

"కానోరే బాబ్జి! నాకో చిన్న అనుమానంరా! ఇంత పెద్ద యూనివర్సిటీలో యింకెవరూ రాజశేఖరాలు దొరకనట్లు—— ఎవరిజోలికి పోని నన్ను....నన్నే....ఏమిటోరా నాకు నమ్మబుద్ధి కావటంలేదు."

"ఒకరికి మరొహరంటే యిష్టముండటానికి కారణాలు అక్కర్లేదురా సుబ్బారావ్! అయినా నీవొక సినిక్‌విరా బాబూ! ఈ ఛాన్స్ పోగొట్టుకుంటే నిన్ను యింకెవ్వరో లవ్వేడుస్తారన్నది వుట్టి భ్రమ మాత్రమే."

"అంతేనంటావా?"

"ఒరేయ్ సుబ్బారావ్! నీకు సినిమాల్లోలా ప్రేమించి చెట్లంబడి, పుట్టల్లెవు గాబట్టి టాంక్‌బండ్‌లవెంబడి, డ్యూయెట్లు పాడుకోవాలని వుందా? పెళ్ళి చేసుకుని చందమామ మార్కు పాటలు పాడాలని వుందా! క్విక్ చెప్పేయ్ ఏర్పాటుచేస్తాను."

వాడింకేం మాట్లాడలేదు. రాత్రి వాడికి నిద్ర లేదనిమాత్రం వాడు ప్రక్కమీద తెగ దొర్లటాన తెలిసింది.

* * *

దానికి కారణంగూడ మరునాడు తెలిసింది. సాయంత్రం రూముకు రాగానే చెప్పాడు తనా రోజు చేసిన ఘనకార్యం.

ఆ అమ్మాయి వ్రాసిన లెటర్ తీసుకు వెళ్ళి ప్రిన్సుపాల్‌గారి టేబుల్ మీద పెట్టాడుట. పూర్తిగా చదివి ప్రిన్సుపాల్‌గారు అడిగారుట.

"వ్వాటీజ్ దిస్ సుబ్బారావ్?"


"దిసీజే లెటర్!" చిన్నప్పటి ఇంగ్లీషు మాష్టరుకు చెప్పినట్లు చెప్పాడట.

"తెలుసయ్యా! ఈ లెటర్ నాకివ్వటంలో నీ ఉద్దేశ్యం ఏమిటని? పైగా అది నీకు వ్రాసింది." [వీడనటం "నాకు వ్రాసిందయినా కాదు" అని ఆయన మాటల్లో స్ఫురించిందిట. పెద్దవాళ్ళనంటే రెండు కళ్ళు పోతాయ్! నాకేం. అని అన్నాననుకోండి]

"అవునండీ! ఇట్లా ఆడపిల్లలు బరితెగించిపోతే ఎలాచెప్పండి. చదువుమీద శ్రద్ధ దెబ్బతింటుందాలేదా. చెప్పండిసార్! మీరే చెప్పండి."

"ఏందయ్యా గోల పొద్దున్నే! నిజమే! ఆ అమ్మాయికు బుద్ధిలేదు సుబ్బారావ్! ఉంటే నీకెందుకు వ్రాస్తుందీ - కదూ!" అన్నారు.

"చెప్పాను గదుసార్! నన్నల్లరిపా




లేచ్యయటానికే యదంతా...."

"అయితే నన్నేమంటావ్ చెప్పు. ఇదా మీ పర్సనలెఫయిర్, అయినా బుద్ధిమంతుడివి వచ్చి చెప్పావ్ గాబట్టి ఏం చేయమంటావో గూడ చెప్పు. పిలిచి అక్షింతలు వేయనా? వాళ్ళ నాన్నకు రిపోర్టిమ్మంటావా? క్షమాపణ చెప్పించమంటావా టీసీ యిచ్చి వంపేయమంటావా - అయినా నీకెలా బుద్ధిలేదు సుశీలా! యింకెవరికి వ్రాసినా ప్రభుత్వం వారి మాడర్న్ బ్రెడ్ నెయ్యిలో వేసుకుని తినేవారే అని తిట్టగా- చెప్పవయ్యా ప్రైవాటిల్లో ఏం చేయమంటావ్?" అన్నారుట సీరియస్‌గా.

నిజంగానే ప్రైవాటిల్లో తనేది టిక్ చేసినా ఆయన తకామని చేస్తారనుకున్నాడేమో? అందుకని జాలి పడిపోయి 'అబ్బే అదేం వద్దండి ఆ పిల్ల కేరెక్టర్ నావల్ల చెడటం నాకిష్టంలేదు" అన్నాడుట ఏదో ఉద్ధరించినట్లు.

"సరేలే! నే పిలిచి చివాట్లు వేసి- సుబ్బారావ్ జోలికి పోకమ్మా అవ*టాఅని తిడ్తాలేగాని నీవింక వెళ్ళి చదువుకోమ్మా సుబ్బారావ్!" అన్నారుట.

సరిగ్గా గుర్తులేదు పరుసక్రమం-కాలర్ సర్దుకుని థాంక్స్ చెప్పడమో - థాంక్స్ చెప్పి కాలర్ సర్దుకోవడమో చేసి స్ప్రింగ్ డోర్స్ తెరిచాడుట,

*　　*　　*

ఇది జరిగిపోయి యిప్పటికే ఒకటి రెండు సెప్టెంబర్‌లు గడిచాయి గాబట్టి, చెప్పటం ఆలశ్యం చేస్తే కథ సుఖాంతమయినా-నా కథ ట్రాజెడీ అవుతుందనే భయంతోనూ వీడు లెటర్ తీసుకు వెళ్ళి ప్రింసుపాల్ గారికి యిచ్చిన రోజు మధ్యాహ్నం ఆయన రూంలో ఆయనకు సుశీలకు మధ్య జరిగిన సంభాషణ, దరిబలా నాకు తెలుసుగాబట్టి, యిక్కడ వ్రాసేసి నేచక్కాపోతాను,

"ఏమ్మా సుశీలా! నీవేనా యిది వ్రాసింది?"

"అవున్సార్!"

"తప్పుగదమ్మా యిలా వ్రాయటం?"

"అదేంటి సార్! మీరూ అలానే అంటారు. తప్పేవిఁటండి యిందులో నాకు మీరు యిష్టమని వ్రాస్తే తప్పా?"

"కాదనుకో .... అయినా పెద్దవాళ్ళన్నారుగా....చూసావ్!"

"అదేవిఁటిసార్! ఇది పూర్తిగా మా పర్సనల్ ఎఫెయిర్. అసలు మ్యారేజెస్ పూర్తిగా యువతీ యువకులకు సంబంధించిన విషయం. ఇందులో యింకోళ్ళ జోక్యమే నేరమంటాను నేను. ఇద్దరికీ ఒకరిమీద మరొకరికి యిష్టంవుంటే పెద్దవాళ్ళకు చెప్పటం...."


"అదేనమ్మా! నేనూ...."

"....చేసుకోబోతున్నామనీను, పెళ్ళి ఎలా చేసుకుంటే మీకిష్టమో చెప్పండనీ అని అడగటం వరకే."

"అయినా నీకు సుబ్బారావ్ ఎలా నచ్చాడమ్మా! అతను ఉత్తి...."

"అందుకేసార్ నచ్చింది పోస్ట్‌గ్రాడ్యుయేట్ కాబోతున్నదానిని ఆమాత్రం స్టడీ చేయకుండానే వ్రాసానంటారా!"

"సరెసరే! ఎగ్జామినేషన్స్ దగ్గరికొస్తున్నాయి. అవయ్యాకనే రోడ్డెక్కండి? గుడ్ లక్!"



అన్నారు చివరికి ఏమనటానికి తోచక.

సుశీల వెంటనే బయటపడింది. ఇంటికి వెళ్ళి తన స్పానియల్‌తో చెప్పి సంబరపడటానికి.

అయ్యా అదీ కథ!

ఆహోప్యాలేకరే అన్న సుశీల కథ!!

సుశీలను చేసుకున్న మా సుబ్బారావ్ కథ!!!

*

అంకితం:

బుడుగు వెంకటరమణకు అచ్చంగా